జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు




ప్రచురణ : TG / AP. ఆదివారం, డిసెంబర్ 28, 2025 సంపుటి 01, సంచిక 212, పేజీలు 04.




## పట్టణాలు, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

### మహబూబాబాద్ జిల్లా పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మహబూబాబాద్ / సందేశం టైమ్స్: పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా సుమారు రూ.17 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, పట్టణాల్లో సౌకర్యాల విస్తరణ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని, పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ సమతుల్య అభివృద్ధి సాధిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## డా. మన్మోహన్ సింగ్ ప్రథమ వర్ధంతి: ఘనంగా నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ / సందేశం టైమ్స్: మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆ మహనీయుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, సీఎం సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ గారు పాల్గొని డా. మన్మోహన్ సింగ్ గారి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశ ఆర్థిక సంస్కరణలకు పునాది వేసిన గొప్ప నాయకుడు డా. మన్మోహన్ సింగ్ గారని, ఆయన ప్రధానిగా దేశ అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. నిజాయితీ, వినయం, పరిపాలనా దక్షతలతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మహనీయుడని కొనియాడారు.

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల సంక్షేమం, ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా ఆయన పని చేశారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అవుతుందని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ATA వేడుకలు ఫైనల్–2025కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరు తెలుగు భాషా–సంస్కృతి విశ్వవ్యాప్తికి ATA సేవలు అభినందనీయం



హైదరాబాద్ / సందేశం టైమ్స్: తెలంగాణ రాష్ట్ర గౌరవ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారు ముఖ్య అతిథిగా హాజరై అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ATA) ఆధ్వర్యంలో నిర్వహించిన 'ATA వేడుకలు ఫైనల్–2025' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 27, 2025న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి, లక్డీకాపూల్లో వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించడంలో అమెరికన్ తెలుగు అసోసియేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ప్రవాస తెలుగువారు తమ మూలాలను మరిచిపోకుండా, కొత్త తరాలకు తెలుగు సంస్కృతి విలువలను చేరవేస్తుండటం గర్వకారణమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగు ప్రజల సమృద్ధి చెందిన వారసత్వాన్ని ప్రతిబింబించాయని, కళాకారుల ప్రతిభ, నిబద్ధత ప్రశంసనీయమని గవర్నర్ అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు తెలుగు సంస్కృతిని అంతర్జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేస్తాయని ఆయన అన్నారు.ఈ వేడుకలో ATA ప్రతినిధులు, కళాకారులు, ప్రవాస తెలుగు సంఘాల సభ్యులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా ముగిసింది.

## బంగారం – వెండి: మధ్యతరగతి పెట్టుబడిదారుల ముందున్న కీలక నిర్ణయం




హైదరాబాద్ / సందేశం టైమ్స్:ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయులకు చేరుకోవడంతో మధ్యతరగతి కుటుంబాల్లో పెట్టుబడులపై చర్చ మరింత ఉత్కంఠను రేపుతోంది. సంప్రదాయంగా సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం ధరలు నిరంతరం పెరుగుతుండగా, మరోవైపు వెండి కూడా వేగంగా విలువ పెంచుకుంటూ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తోంది.

గత కొన్ని సంవత్సరాల గణాంకాలను పరిశీలిస్తే, బంగారం స్థిరమైన రాబడులతో భద్రతకు ప్రతీకగా కొనసాగుతోంది. అయితే పారిశ్రామిక అవసరాలు, అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్ కారణంగా వెండి ధరలు బంగారంతో పోటీగా పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలికంగా చూస్తే వెండి పెట్టుబడులు కూడా లాభదాయకంగా మారే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు వంటి అంశాలు విలువైన లోహాల ధరలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక్క లోహంపైనే ఆధారపడకుండా పెట్టుబడుల్లో సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.మధ్యతరగతి పెట్టుబడిదారులు తమ ఆదాయం, భవిష్యత్ అవసరాలు, పెట్టుబడి కాలపరిమితిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచనలు వినిపిస్తున్నాయి. బంగారం భద్రతను అందిస్తే, వెండి వేగవంతమైన వృద్ధి అవకాశాలను చూపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మొత్తంగా చూస్తే, బంగారం–వెండి మధ్య ఎంపిక అనేది వ్యక్తిగత ఆర్థిక లక్ష్యాలపై ఆధారపడి ఉంటుందని, ఆలోచనాత్మక నిర్ణయాలే మధ్యతరగతి భవిష్యత్ ఆర్థిక భద్రతకు దారి చూపుతాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## IPL 2026: ప్రతి సంస్థలో అతి ఖరీదైన 3 ఆటగాళ్లు – భారీ బిడ్ కానీ భారీ ఆశాలు



## మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో మర్వెల్లి గ్రామానికి పలు నూతన భవనాలు మంజూరు

ఐకెపి సెంటర్ రెండు మంజూరు
గోదాము నిర్మాణం
పి హెచ్ సి సబ్ సెంటర్ బిల్డింగ్ మంజూరు



సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి27డిసెంబర్ సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం మర్వెల్లి గ్రామానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు పలు కీలక అభివృద్ధి భవనాలు మంజూరయ్యాయి. నూతనంగా సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన చిన్నపట్ల మల్లేశ్వరి గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఈ మంజూర్లు సాధ్యమయ్యాయి.గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలను బలోపేతం చేయడానికి రెండు ఐకెపి సెంటర్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఒక ఐకెపి సెంటర్ నూతన భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. అలాగే రైతులు పండించిన పంటను సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు గోదాం నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. దీంతో మహిళలు, రైతులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది.వైద్య సేవల విస్తరణకు పి.హెచ్. సి.సబ్ సెంటర్ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో పిహెచ్సి సబ్ సెంటర్ నూతన భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేశారు. ఈ భవనం పూర్తయ్యాక గ్రామస్థులకు సమీపంలోనే ప్రాథమిక వైద్యం అందుబాటులోకి రానుంది.సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరి మాట్లాడుతూమంజూరైన ఈ భవనాల కోసం సోమవారం (29-12-2025) నాడు నూతన సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరి, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరి మాట్లాడుతూ,మా మర్వెల్లి గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుండి నడిపిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నాను" అని తెలిపారు

## RTC బస్ – పత్తి లోడ్ ట్రాక్టర్ ఢీ : నల్ల పట్టా కారణంగా ప్రమాదం జరిగినట్లు అనుమానం





వంగూరు మండలం/సర్వారెడ్డిపల్లి తాండ (సందేశం టైమ్స్): వంగూరు మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి తాండ సమీపంలో అచ్చంపేట డిపోకు చెందిన RTC బస్ (TS09 Z 8116) మరియు అయ్యవారిపల్లి తాండ గ్రామానికి చెందిన పత్తి లోడ్ ట్రాక్టర్ ఢీకొన్న ఘటనపై కొత్త అంశం వెలుగులోకి వచ్చింది.ట్రాక్టర్ ట్రక్కుపైలోడ్ చేసినపత్తికినల్లపట్టా కప్పి ఉండటంతో, వెనుక నుంచి వేగంగా వచ్చిన బస్సు డ్రైవర్‌కు ట్రాక్టర్‌సరిగాకనిపించలేదని,దీంతో ట్రాక్టర్ బ్యాక్ సైడ్ నుంచి బస్సు ఢీకొట్టినట్లుస్థానికులుఅనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం ఏమీ జరగలేదు. అయితే బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులకు గాయాలుకావడంతోవారినిసమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో కొందరికి స్వల్ప గాయాలు కాగా, మరికొందరి పరిస్థితిని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు.పత్తికి కప్పిన నల్ల పట్టా,బస్సువేగం,డ్రైవింగ్ నిర్లక్ష్యం వంటి అంశాలపై విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనతో కొంతసేపు ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.

## 108 అంబులెన్స్ సేవలు మరువలేనివి రహదారికి అడ్డంగా ఉన్న నీరు



నీరును దాటుకొని గర్భిణీని ఆస్పత్రికి తరలించిన అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి, పైలెట్ లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

ఆందోల్ |

సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గ ప్రతినిధి 27డిసెంబర్ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ బొమ్మరెడ్డిగూడెం తండాలో నివసిస్తున్న అనూష అనే మహిళ పురిటి నొప్పులతో బాధపడుతున్నప్పుడు అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి ప్రభుత్వ 108 వాహనం రావడం జరిగింది. అంబులెన్స్ తండాకు వెళ్లే దారికి అడ్డంగా నీరు ఉండడంతో 108 వాహనము మార్గమధ్యంలో నిలిచిపోయింది. దీంతో 108 వాహనంలోని ఈఎంటి, పైలెట్ ఇద్దరు కూడా స్ట్రెక్చర్ పై నీరు దాటి ఆ మహిళను తీసుకువచ్చి ఆంబులెన్స్ లో ప్రాథమిక వైద్యం చేసుకుంటూ సంగారెడ్డి లోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రికి తరలించారు.వైద్య సిబ్బంది, పేషెంట్ తరపున బంధువులు కూడా 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభాస్ ప్రీ-రిలీజ్ ఈవెంట్: అన్ని సంక్రాంతి 2026 చిత్రాల విజయం కోసం ఆకాంక్షలు



హైదరాబాద్ / సందేశం టైమ్స్: పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ది రాజా సాబ్' విడుదలకు ముందుగా హైదరాబాద్‌లో భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించబడింది. ఈ ఘన కార్యక్రమంలో ప్రభాస్ సంక్రాంతి 2026లో విడుదలవనున్న అన్ని సినిమాలూ బ్లాక్‌బస్టర్గా సాగాలని అభిమానులకు అభిలాషించారు.ఈ సందర్భంలో ప్రభాస్ మాట్లాడుతూ, "సంక్రాంతికి విడుదలయ్యే అన్ని సినిమాలు విజయం సాధించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. సీనియర్స్ నుండి నేర్చుకున్నదే మాకు ఆదర్శం, అందరి స్థానంలో సీనియర్స్ ఉన్నారు" అని పేర్కొన్నారు. ఆయన ప్రత్యేకంగా చిత్రబృందానికి, నిర్మాతకు అభినందనలు తెలిపారు.క్రియాశీల ప్రేక్షకుల మధ్య ప్రభాస్ మాటలు పెద్ద వేడుకగా స్వీకరించబడ్డాయి. ప్రభాస్ ప్రదర్శించిన హాస్యభరిత, ఉత్సాహమైన ప్రసంగం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపినట్లు కనిపించింది. ఈ వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు, సీనియర్ నటీనటులు, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 9, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదలకాబోయే ఈ చిత్రం పై అభిమానుల అంచనాలు ఇప్పటికే భారీగా పెరిగి ఉన్నాయి.

సంగారెడ్డి జిల్లా

## బెల్ట్ షాపుల నియంత్రణపై ఎక్సైజ్-ప్రజాప్రతినిధుల మధ్య వివాదం

## సందేశం టైమ్స్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి



జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి



సిపిఎం ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్

● **సంగారెడ్డి** జోగిపేట, 27 డిసెంబర్ 2025 జోగిపేట పరిధిలో బెల్ట్ షాపుల నిర్వహణ అంశం వివాదాస్పదంగా మారింది. బెల్ట్ షాపులను అరికట్టాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖదేనని సిపిఎం ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ పేర్కొంటూ, జోగిపేట మోనార్క్ ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు.శనివారం జోగిపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పుల్కల్ మండలానికి చెందిన లక్ష్మీ సాగర్ సర్పంచ్ గ్రామంలో బెల్ట్ షాపుల నియంత్రణ కోరుతూ ఫోన్ చేసినప్పుడు, "బెల్ట్ షాపుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది" అని చెప్పడం వ్యాఖ్యగా అభివర్ణించారు. ప్రజల ప్రాణాల కంటే ఆదాయానికే ప్రాధాన్యం ఇస్తున్నట్టుగా మాట్లాడటం సమంజసం కాదని ఆయన అన్నారు.అయితే మరోవైపు, మద్యం విక్రయం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరులలో ఒకటని, లైసెన్స్ కలిగిన షాపుల ద్వారా విక్రయాలను నియంత్రించడమే ఎక్సైజ్ శాఖ విధానమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. లైసెన్స్ లేని బెల్ట్ షాపులు చట్టవిరుద్ధమైందన, వాటిపై చర్యలు తీసుకోవడం ఎక్సైజ్ శాఖ బాధ్యతేనని తెలిపారు.సర్పంచ్ లేదా ప్రజాప్రతినిధులు ఫిర్యాదు చేసిన వెంటనే, సంబంధిత ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి, చట్ట ప్రకారం అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫిర్యాదులకు స్పందించే సమయంలో అధికారుల మాటతీరు సంయమనంతో, బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందని కూడా వారు సూచిస్తున్నారు.ఈ వ్యవహారంలో ఎక్సైజ్ సీఐ స్పందన తీరుపై ఉన్నతాధికారులు పరిశీలన చేయాలని, లైసెన్స్ లేని మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ ఏరియా సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## జీవో 252 – జర్నలిస్టుల రక్షణ కోసమా ? నియంత్రణ కోసమా ?

జీవో 252 – జర్నలిస్టుల రక్షణ కోసమా? నియంత్రణ కోసమా?

సందేశం టైమ్స్ ప్రత్యేక కథనం

ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా భావించే మీడియా వ్యవస్థను క్రమబద్ధీకరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252 ఇప్పుడు జర్నలిస్టుల మధ్య తీవ్ర చర్చకు దారి తీస్తోంది.

ఈ జీవో అసలు ఉద్దేశం ఏమిటి? జర్నలిస్టులకు ఇందులో ఉన్న ప్రయోజనాలేంటి? అదే సమయంలో జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాలేంటి? అనే ప్రశ్నలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

జీవో 252 తీసుకువచ్చిన అసలు ఉద్దేశం

ప్రభుత్వ వాదన ప్రకారం —

నకిలీ జర్నలిస్టులను నియంత్రించడం

వృత్తి ప్రమాణాలను పెంచడం

అధికారికంగా పనిచేసే జర్నలిస్టులకు గుర్తింపు కల్పించడం

అనే లక్ష్యాలతో ఈ జీవో రూపొందించబడింది.

ప్రెస్ అక్రిడిటేషన్ కోసం నిర్దిష్ట అర్హతలు, ఆదాయ పరిమితులు, సంస్థ రిజిస్ట్రేషన్, సేవా కాలం వంటి నిబంధనలు ప్రవేశపెట్టడం ద్వారా మీడియా రంగాన్ని క్రమబద్ధం చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా చెబుతున్నారు.

జీవో 252 ద్వారా జర్నలిస్టులకు కలిగే ప్రయోజనాలు

ఈ జీవో అమలు సక్రమంగా జరిగితే కొన్ని ప్రయోజనాలు ఉండవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

- నిజమైన జర్నలిస్టులకు అధికారిక గుర్తింపు
- నకిలీ ప్రెస్ కార్డుల అడ్డుకట్ట
- ప్రభుత్వ కార్యక్రమాలు, సమాచారం పొందడంలో స్పష్టత
- జర్నలిస్టుల వృత్తికి ఒక స్థిరమైన గుర్తింపు
- మీడియా రంగంలో కొంత క్రమశిక్షణ

అయితే ఇవన్నీ అమలు న్యాయంగా జరిగితేనే సాధ్యమనే మాట వినిపిస్తోంది.

జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయం ఏమిటి?

జీవో 252లోని కొన్ని నిబంధనలు మాత్రం గ్రౌండ్ లెవెల్ జర్నలిస్టులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

🔴 గ్రామ, మండల, డివిజన్ స్థాయి జర్నలిస్టుల విస్మరణ

చాలామంది స్థానిక జర్నలిస్టులు జీతాలు లేకుండా ప్రజా సమస్యలపై పోరాడుతున్నారు. ఆదాయ పరిమితుల నిబంధన వీరిని అక్రిడిటేషన్ నుంచి బయటకు నెట్టేస్తోంది.

🔴 చిన్న పత్రికలు, వెబ్ మీడియాకు అన్యాయం

ప్రభుత్వ ప్రకటనలు లేక, పరిమిత వనరులతో నడిచే చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా ఈ జీవోతో మరింత దెబ్బతింటున్నాయి.

🔴 పెద్ద మీడియాకు మేలు – చిన్న మీడియాకు శిక్ష

కార్పొరేట్ మీడియాకు అనుకూలంగా, ప్రజా మీడియాను పక్కన పెట్టేలా నిబంధనలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

🔴 ప్రశ్నించే జర్నలిజానికి అడ్డంకి

అక్రిడిటేషన్ రద్దు భయం వల్ల ప్రభుత్వంపై ప్రశ్నించే స్వేచ్ఛకు భంగం కలుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. జీవో 252 – రక్షణా? నియంత్రణా? జీవో 252 నిజంగా జర్నలిస్టులను కాపాడేందుకా? లేక మీడియాను నియంత్రించేందుకా? అనే సందేహాలు ఇప్పుడు బలపడుతున్నాయి.

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన మీడియానే ప్రభుత్వ నిబంధనల వల్ల భయపడే పరిస్థితి వస్తే అది ప్రజల హక్కులకే ముప్పు అవుతుందని సీనియర్ జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు.

సందేశం టైమ్స్ అభిప్రాయం

జర్నలిజాన్ని శుద్ధి చేయాలనే ఆలోచన మంచిదే.

కానీ గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పనిచేసే నిజమైన జర్నలిస్టుల గొంతు నొక్కే విధంగా జీవోలు ఉంటే అవి సవరణకు గురవాల్సిందే.ప్రభుత్వం జర్నలిస్టు సంఘాలు, చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి జీవో 252ను మానవీయంగా, ప్రజాస్వామ్యబద్ధంగా సవరించాల్సిన అవసరం ఉంది.



# రైతంటే భయం... ఎన్నికలకు వెనకడుగు!

### సర్పంచ్ ఫలితాలతో కుదేలైన కాంగ్రెస్ సర్కార్ – రైతుల ఓట్లున్న ఎన్నికలపై జంకు

హైదరాబాద్, డిసెంబర్ 26 / సందేశం టైమ్స్: రైతులంటేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ప్రభుత్వ పెద్దలు తీవ్ర కలవరానికి గురవుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రైతన్నలు ఇచ్చిన గట్టి షాక్ సర్కార్‌ను ఆందోళనకు గురిచేసిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సర్పంచ్ ఎన్నికల్లో ఎదురైన పరాభవం ఒకవైపు, ప్రతిపక్ష నేత కేసీఆర్ నిర్వహించిన ఒక్క ప్రెస్‌మీట్‌తో ప్రభుత్వం మరింత ఇబ్బందుల్లో పడినట్టు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉన్నదని గ్రహించిన ప్రభుత్వం... రైతులు నేరుగా ఓటు వేసే ఎన్నికల నుంచి వెనక్కి తగ్గుతున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఉన్నపళంగా సహకార సంఘాల రద్దు**

ఈ నేపథ్యంలోనే గ్రామాల్లోని 906 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్), 9 డీసీసీబీలు, 9 డీసీఎంఎస్‌ల పాలకవర్గాలను ప్రభుత్వం హఠాత్తుగా రద్దు చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. వీటి పదవీకాలం ఫిబ్రవరిలో ముగిసినా, ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకుండా గడువు పొడిగిస్తూ వచ్చిన ప్రభుత్వం... ఇప్పుడు ఒక్కసారిగా కమిటీలనే రద్దు చేయడం వెనుక రాజకీయ భయమే కారణమన్న వాదన వినిపిస్తోంది.

**రైతుల ఓట్లు పడే ఎన్నికలంటే దూరం**

రెండేళ్ల పాలనలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహానికి దారితీసినట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

యూరియా కొరత, విత్తనాల లేమి, పంటలు అమ్ముకోలేని పరిస్థితి, మద్దతు ధర లభించకపోవడం, బోనస్ రాకపోవడం, రైతుభరోసా అమలు కాకపోవడం, అరకొర రుణమాఫీ వంటి అంశాలు రైతులను తీవ్రంగా నిరాశపరిచాయి. ముఖ్యంగా యూరియా కోసం రాత్రింబవళ్లు క్యూలలో నిలబడాల్సిన పరిస్థితులు రైతుల ఆగ్రహాన్ని మరింత పెంచాయని విశ్లేషిస్తున్నారు.ఈ అసంతృప్తి సర్పంచ్ ఎన్నికల్లో స్పష్టంగా బయటపడిందని, రైతులే మెజారిటీగా ఓటు వేసిన ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటుతో గట్టి గుణపాఠం చెప్పారని అంటున్నారు.

**నామినేటెడ్ పాలన వైపు అడుగులు**

ఈ ఫలితాలతో కంగుతిన్న ప్రభుత్వం, రైతులు నేరుగా పాల్గొనే ఎన్నికలు నిర్వహిస్తే మరోసారి పరాభవం తప్పదన్న భయంతోనే ఎన్నికలకు దూరంగా ఉంటోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే పీఏసీఎస్, డీసీసీబీలు, డీసీఎంఎస్‌లకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్లు, డైరెక్టర్లను నియమించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందన్న సమాచారం బయటకు వస్తోంది.

**కాంగ్రెస్‌కు కొరకరాని కొయ్యగా పీఏసీఎస్‌లు**

పీఏసీఎస్‌లు రైతుల సమూహానికి ప్రతీకగా గ్రామాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రుణాలు, యూరియా సరఫరా, ప్రభుత్వ పథకాల అమలులో ప్రధాన భూమిక వహిస్తున్న ఈ సంఘాలు... ఇటీవల కాంగ్రెస్‌కు కొరకరాని కొయ్యగా మారాయని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. పీఏసీఎస్ పాలకవర్గాల్లో మెజారిటీ సభ్యులు ప్రతిపక్షానికి సానుభూతిపరులుగా ఉన్నారన్న అనుమానంతోనే వాటిని రద్దు చేశారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.మొత్తంగా చూస్తే... రైతుల ఆగ్రహం, ఓటమి భయం, ఎన్నికల భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రక్రియల నుంచి వెనక్కి తగ్గుతోందన్న విమర్శలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.




# ఆర్టీసీలో 198 పోస్టులు: ఈ నెల 30 నుంచి దరఖాస్తుల స్వీకరణ

### ట్రాఫిక్, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టుల భర్తీ

హైదరాబాద్ / సందేశం టైమ్స్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ)లో వివిధ ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఈ నెల 30వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని తెలంగాణ పోలీసు నియామక మండలి సంచాలకులు వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్టీసీలో 84 ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ, 114 మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టులు కలిపి మొత్తం 198 ఉద్యోగాల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ పోస్టులకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు డిసెంబర్ 30వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 2026 జనవరి 20వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు

👉 www.tgprb.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఈ ఉద్యోగాలకు సంబంధించిన అర్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం, పరీక్ష విధానం, ఇతర వివరాలు అన్నీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు పూర్తి వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.

# తెలంగాణలో ఆరుగురు ఐపీఎస్‌లకు డీఐజీగా పదోన్నతులు

### 2012 బ్యాచ్ అధికారులకు కీలక బాధ్యతలు – 2026 జనవరి 1 నుంచి అమలు



City Name

హైదరాబాద్ / సందేశం టైమ్స్: తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం చుడుతూ ఆరుగురు ఐపీఎస్ అధికారులకు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డీఐజీ) హోదాలో పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు అధికారిక ఆదేశాలు విడుదల చేశారు.

పదోన్నతి పొందిన అధికారులంతా 2012 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్‌లు కావడం విశేషం. వీరిలో

➡ శ్వేత,
➡ భాస్కరన్,
➡ చందన దీప్తి,
➡ శింగెనవర్,
➡ విజయ్ కుమార్,
➡ రోహిణి

ఉన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వీరంతా 2026 జనవరి 1వ తేదీ నుంచి డీఐజీలుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్ర పోలీస్ విభాగంలో ఫీల్డ్ అనుభవం, పరిపాలనా నైపుణ్యం కలిగిన అధికారులకు ఈ పదోన్నతులు ఇవ్వడం ద్వారా పోలీస్ వ్యవస్థ పనితీరు మరింత బలోపేతం అవుతుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

**విశ్లేషణ – అనుభవానికే పెద్దపీట**

రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో ఈ పదోన్నతులపై పలువురు విశ్లేషకులు స్పందించారు.

సీనియర్ భద్రతా విశ్లేషకుడు కె. నరసింహారెడ్డి మాట్లాడుతూ –

“2012 బ్యాచ్ అధికారులు ఫీల్డ్‌లో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. వీరికి డీఐజీ బాధ్యతలు ఇవ్వడం సమయోచిత నిర్ణయం” అని అభిప్రాయపడ్డారు.

రాజకీయ–పరిపాలనా విశ్లేషకుడు డా. ఎం. శ్రీధర్ వ్యాఖ్యానిస్తూ –

“పోలీస్ శాఖలో అనుభవం ఉన్న అధికారులను ప్రోత్సహించడం వల్ల జిల్లాల మధ్య సమన్వయం మెరుగుపడుతుంది. మహిళా అధికారులకు కూడా సముచిత ప్రాధాన్యం ఇవ్వడం ప్రశంసనీయం” అన్నారు.

మాజీ పోలీస్ అధికారి పి. రవికుమార్ మాట్లాడుతూ –

“డీఐజీ స్థాయి అధికారుల సంఖ్య పెరగడం వల్ల రీజినల్ పోలీస్ పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుంది” అని తెలిపారు.




# ఆంధ్రప్రదేశ్ రైల్వే ప్రయాణికులకు తీపి కబురు... గుంతకల్లు–మార్కాపూర్ మధ్య కొత్త ప్యాసింజర్ రైలు!

హైదరాబాద్ / సందేశం టైమ్స్: ఆంధ్రప్రదేశ్‌లో రైలు ప్రయాణికుల చిరకాల కోరిక నెరవేరే దిశగా కీలక అడుగు పడింది. గుంతకల్లు నుంచి మార్కాపూర్ రోడ్ వరకు నడిచే కొత్త ప్యాసింజర్ రైలు సేవను ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమవుతోంది. ఈ నిర్ణయంతో అనంతపురం, నంద్యాల, ప్రకాశం జిల్లాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడనుంది.ప్రస్తుతం ఈ మార్గంలో సరైన రైలు కనెక్టివిటీ లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గుంతకల్లు–మార్కాపూర్ ప్యాసింజర్ రైలు ప్రతిపాదన ప్రజలకు ఊరట కలిగిస్తోంది.

ఈ రైలు నంద్యాల మీదుగా ప్రయాణించే అవకాశముందని రైల్వే వర్గాలు సూచిస్తున్నాయి. రోజువారీ సేవగా అందుబాటులోకి వస్తే తక్కువ ఖర్చుతో సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని ప్రయాణికులు భావిస్తున్నారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు చేరవేయడానికి, విద్యార్థులు కళాశాలలకు వెళ్లేందుకు ఈ రైలు ఎంతో ఉపయోగపడనుంది.

కొత్త రైలు సేవ ప్రారంభం వల్ల గుంతకల్లు–మార్కాపూర్ రూట్‌లో రాకపోకలు వేగవంతమవడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి కూడా ఊతం లభించనుంది. వ్యాపార కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.త్వరలోనే అధికారిక షెడ్యూల్, స్టేషన్ స్టాప్‌ల వివరాలు విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. మొత్తంగా ఈ కొత్త ప్యాసింజర్ రైలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రైల్వే శాఖ అందిస్తున్న మరో శుభవార్తగా నిలవనుంది.




# ఏపీ మెడికల్ కాలేజీలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ ఉద్యోగావకాశం — 60 ఖాళీల భర్తీకి దరఖాస్తులు ప్రారంభం

హైదరాబాద్ / సందేశం టైమ్స్: ఆంధ్రప్రదేశ్‌లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, రాజమహేంద్రవరం మరియు దానికి సంబంధించిన ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో వివిధ పరిశ్రమాత్మక, సపోర్ట్ సేవల ఉద్యోగాల భర్తీకి 60 ఖాళీలకు దరఖాస్తులు ప్రారంభమైనాయి. ఇందులో ముఖ్యంగా ఉద్యోగ శ్రేణిలో భాగంగా జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (General Duty Attendant, GDA) పోస్టులకూ అవకాశం ఉంది, ఇది దరఖాస్తాదారులకు మంచి ఉద్యోగావకాశంగా నిలుస్తోంది.
ఈ నియామకాలు ఉత్తర గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని GMC (Government Medical College) మరియు GTGH (Government Teaching General Hospital) స్థాయిలో నిర్వహించబడుతున్నాయి. మొత్తం 60 ఖాళీలలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ పోస్టులు కూడా ఉన్నాయి, ఇది పాటించే మొత్తం నియామకాలకు భాగమని అధికారిక సమాచారం తెలిపింది.
📌 దరఖాస్తుల ముఖ్య వివరాలు:
పోస్ట్ పేరు: జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (GDA) సహా మెడికల్ కాలేజ్ ఉద్యోగాలు
మొత్తం ఖాళీలు: 60 అన్ని పోస్టులు (GDA సహా వివిధ విభాగాలు)
పని ప్రదేశం: రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ దరఖాస్తుల ఆఫ్‌లైన్ ప్రారంభం: 26 డిసెంబర్ 2025
చివరి తేదీ: 09 జనవరి 2026
అర్హత: కనీసం SSC/10వ తరగతి ఉత్తీర్ణత (జీడీఏఫ్ పోస్టుకు) లేదా సంబంధిత పోస్టుకు అవసరమైన విద్యార్హతలు.
వయో పరిమితి: సాధారణకు గరిష్ఠ వయస్సు 42 సంవత్సరాలు (చెల్లుబాటు relaxations తో 52 వరకు).
ఈ నియామక ప్రక్రియలో ఉపాధి పొందే అభ్యర్థులు ఆరోగ్య రంగంలో ప్రాధాన్యమైన సేవలలో పాల్గొనగలుగుతారు. GMC & GTGH భవిష్యత్తులో పేషెంట్లకు మెరుగైన సేవలందించే దిశగా ఈ సపోర్ట్ సిబ్బంది కీలకంగా పనిచేస్తారన్న విశ్లేషణ జరుగుతోంది.
దరఖాస్తు ఫారం మరియు అధికారిక నోటిఫికేషన్‌ను తూర్పు గోదావరి జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పొందవచ్చని అధికారులు సూచించారు.



# “బై బై ఢిల్లీ... హలో సౌత్ క్యాపిటల్?” — భారత రాజధాని మార్పుపై తక్కువ కాదు, ఎక్కువ చర్చ!

హైదరాబాద్ / సందేశం టైమ్స్: ఇటీవల అంతర్జాతీయ, దేశీయ మీడియా, సామాజిక మీడియాలో పెద్ద చర్చకేర్పడింది భారత్‌లో రాష్ట్ర రాజధాని స్థానాన్ని ఢిల్లీలోనే కొనసాగించాలా లేదా దక్షిణ నగరాల్లో పెట్టాలా? అనే విషయం. చాలా ప్రేక్షకులు, నెట్‌ిజన్లు ప్రస్తుతం ‘సౌత్ క్యాపిటల్’ వంటి ఆలోచనలకు మద్దతుగా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచుతున్నారు. ఇది పూర్తిగా అధికారిక నిర్ణయం కాకపోయినా... చాలామంది ప్రజలు ఢిల్లీలోని వాతావరణ సంబంధ సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉదాహరణకు, ఇటీవల ఒక మహిళ తన అనుభవాల గురించి షేర్ చేసిన వీడియోలో బెంగుళురును భారత రాజధాని చేయాల్సినదిగా సూచించింది – ఆమె తెలిపిన ప్రధాన కారణాలలో గాలి కాలుష్యం, మహిళల భద్రత, ఉత్తమ మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ✔️ కొంతమంది ఏమన్నారంటే: “దక్షిణ నగరాలు, ప్రత్యేకంగా బెంగుళూరు లేదా హైదరాబాద్ వంటి ప్రాంతాలు జీవన నాణ్యత పరంగా ఢిల్లీలో సందర్భం గాలికి ఎక్కువ అభివృద్ధి చూపుతున్నవి.”
✔️ మరికొందరు మాత్రం ఇటీవల ఢిల్లీలోని పొల్యూషన్ సమస్య, భవనం సదుపాయాల పరిమితులు వంటి అంశాలపై ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. అయితే ఈ entire “సౌత్ క్యాపిటల్” అంశం ఇంకా అధికారిక విభాగాలు పరిశీలిస్తున్నది కాదు – ఇది ఇప్పటికీ సామాజిక చర్చగా నిలిచిపోతుంది.
గమనిక: భారత రాజధాని స్థానాన్ని మార్చడం అంటే
- పార్లమెంట్, ప్రధాన నాయకత్వ కార్యాలయాలు వారికి కూడా పెద్ద మార్పు కావాలి
- పరిపాలనా, చట్టపరమైన సవాళ్లు ఉన్నాయి
- రాజధాని మార్పు వంటి నిర్ణయం రాష్ట్రాలపైనా, కేంద్ర ప్రభుత్వానపైనా పెద్ద భరోసాలు అవసరం అయ్యే అంశం ఈ చర్చ ప్రజల్లో పెరుగుతూనే ఉంది, అలాగే పర్యావరణ, జీవన ప్రమాణాలపై సమగ్ర అధ్యయనం అవసరమని అనేక విశ్లేషకులు భావిస్తున్నారు.


THIRUVALLUR DISTRICT POLICE/GETTYIMAGES

## **నాగుపాముతో విఫలం... కట్లపాముతో హత్య ప్రయత్నం!

# కేరళలో భయంకరమైన పాముల హత్య యత్నం కేసు

హైదరాబాద్ / సందేశం టైమ్స్: కేరళాలోని కొల్లం జిల్లాలో చోటుచేసుకున్న ఘోర ఘటనలో ఒక వ్యక్తి తన భార్యపై హత్యకు రెండు వేర్వేరు పాములను ఉపయోగించారనే రహస్యమంతల వివరాలు వెలుగు చూశాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు మొదట నాగుపాము (Russell’s viper) ఉపయోగించి హత్యకు ప్రయత్నించగా, ఆ యత్నం విఫలమైంది.
దీనంతా విఫలమైన తర్వాత, ఆయన క్రమంగా మరింత ప్రమాదకరమైన కట్లపామును (Indian cobra) వినియోగించి రెండవసారి హత్య ప్రయత్నం చేసినట్టు దర్యాప్తు తెలిపింది. మొదటి యత్నంలో బాధితురాలు మౌనంగా, మరీ కొంత సహాయంతో తనను రక్షించుకోగలిగింది. అయినప్పటికీ, రెండవ ప్రయత్నంలో పరిస్థితి తీవ్రమై, బాధితురాలు ప్రమాదానికి లోనయ్యారని అధికారులు తెలిపారు.పోలీస్ విచారణలో పాముల ప్రవర్తన, వాటి విషపరిచయం, డిజిటల్ సాక్ష్యాలు మరియు జంతు నిపుణుల నివేదికలను సమీకరించి కేసును మరింత దృఢతరం చేశారు. ఇది పాముల ఉపయోగం ద్వారా జరగే నేర చర్యలపై ఒక జాగ్రత్త హెచ్చరికగా నిలుస్తుందని పోలీసులు పేర్కొన్నారు.
ఈ కేసు స్థానికులు, సామాజికంగా పెద్ద శోకాన్ని సృష్టించింది. పాము ద్వారా హత్యకు యత్నించడం చట్టపరంగా అత్యంత తీవ్ర నేరంగా పరిగణించబడుతుంది. పోలీసులు కేసుపై తీవ్ర దృష్టి పెట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు.
సందేశం టైమ్స్ విశ్లేషణ: ఈ ఘోర ఘటన పాముల విషం, వాటి దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు జాగ్రత్తగా ఉండాలని, చిన్న రహస్య చర్యలూ సీరియస్ ఫలితాలను తేవగలవని స్పష్టంగా చూపుతోంది




# దివ్యా రెడ్డి “బెస్ట్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్” అవార్డు సాధించిన ఘన విజయగాథ

హైదరాబాద్ / సందేశం టైమ్స్: తూర్పు ప్రాంత అథ్లెటిక్ క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన దివ్యా రెడ్డి ఈ ఏడాది “బెస్ట్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్” అవార్డు గెలుచుకుని క్రీడా రంగంలో ప్రతిభతో మిన్ననిచ్చారు. ఈ అవార్డును రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు ప్రదానం చేస్తారు.
45 ఏళ్ల వయస్సులోనూ దివ్యా రెడ్డి 800 మీటర్లు రేస్‌లో ఉత్తమ సమయాన్ని సాధించి బంగారు పతకంను గెలుచుకున్నారు. ఈ ఘన విజయానికి ఆమె నిశ్శబ్ద శిక్షణ, పట్టుదల మరియు క్రీడా ప్రీతిని ప్రధాన కారణంగా పేర్కొనడం జరిగింది.
పురస్కార ప్రదాన సమారోహంలో దివ్యా రెడ్డి కుటుంబసభ్యులు, కోచ్‌లు మరియు మిత్రులు పాల్గొని ఆమె విజయాన్ని అభినందించారు. క్రీడా విశ్లేషకులు ఈ ఘటనా మధ్య వయస్కులకూ, యువతకు క్రీడల్లో ప్రోత్సాహాన్ని ఇవ్వగలదని, ప్రతి వయసులోనూ ప్రతిభను చూపించవచ్చని ప్రత్యేకంగా పేర్కొన్నారు.
దివ్యా రెడ్డి ఈ విజయం ద్వారా క్రీడా రంగంలో సమర్థత, పట్టుదల మరియు ప్రతిభతో ఎవరైనా గరిష్ఠ స్థాయికి చేరవచ్చని నిరూపించారంటూ స్థానికంగా క్రీడా వర్గాలు సత్కరిస్తున్నాయి.




# ప్రభాస్ ‘ది రాజా సాబ్’ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కథానాయికకు చీర బహుమతి, అభిమానుల ఉత్సాహం!

హైదరాబాద్ / సందేశం టైమ్స్:టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్చే ప్రేరేపితంగా జనవరి 2026లో విడుదలక ఉండే ‘ది రాజా సాబ్’ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో సినీ ప్రముఖులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై మాదిరి కార్యక్రమాన్ని మరింత ప్రాధాన్యంలో నిలబెట్టారు.ఈ సందర్భంగా ప్రధాన ఆకర్షణగా నిలిచింది... హీరోయిన్ రిద్ధి కుమార్‌కి ప్రభాస్ ఒక అందమైన చీరను బహుమతిగా ఇచ్చిన సీన్. చీర బహుమతిని స్వీకరించిన రిద్ధి కుమార్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభాస్‌తో పని చేయడం తనకు అదృష్టమే అని చెప్పింది.సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం హారర్-కామెడీగా రూపొందుతోందని నిర్మాతలు తెలిపారు. కార్యక్రమంలో సినీ ప్రముఖులు, కోచ్‌లు, క్రియేటివ్ టీమ్ సభ్యులు పాల్గొని సినిమా పై అంచనాలను వ్యక్తం చేశారు.ప్రేక్షకులు మరియు అభిమానులు ఈవెంట్ కోసం భారీగా తరలివచ్చి, ప్రభాస్-రిద్ధి కలయిక, బహుమతి సీన్‌లకు ప్రత్యేక స్పందన చూపారు. ఈ ప్రీ-రిలీజ్ ఈవెంట్ సినిమాకు భారీ హైప్‌ను సృష్టించగా, సంక్రాంతి కానుకగా విడుదలక ఉండబోయే ‘ది రాజా సాబ్’పై ప్రేక్షకుల ఆసక్తిని మరింత పెంచింది.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసె అమృత,మొబైల్ : 9052045435, ఈ-మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.